# ఘనంగా టిడిపి నేత పోట్లపూడి రాజేష్ జన్మదిన వేడుకలు





**నాయుడుపేట, పెన్ పవర్, ఆగష్టు 3**

నాయుడుపేట పట్టణంలోని ఎస్ జె జువెలరీస్ అధినేత,తెలుగుదేశం పార్టీ నేత పోట్లపూడి రాజేష్ జన్మదిన వేడుకలు ఆదివారం పట్టణంలోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పోట్లపూడి రాజేష్ కేక్ కట్ చేసి పంచిపెట్టారు.అనంతరం పలువురు వ్యాపారులు,మిత్రులు, శ్రేయోభిలాషులు,కుటుంబ సభ్యులు రాజేష్ కు శాలవాలు కప్పి,పూలమాలలు వేసి,జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో,ఆనందంగా జీవించాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో భారతాల సాయిరామ్ కిషోర్, గోనుపల్లి గురుమూర్తి,బల్లి కుమార్,సతీష్,ప్రభాకర్,రామ్ దేవ్,ధరణి,యాసిన్,మణి రాఘవ, ప్రసాద్,కేవల్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
నెల్లూరు | తిరుపతి | చిత్తూరు

# సమాజంలో అత్యున్నత గౌరవం గురువుల సొంతం

## ఘనంగా బిటిఏ 25వ వార్షికోత్సవ వేడుకలు

**కావలి పెన్ పవర్ (ఆర్సీ ఇంచార్జ్) ఆగష్టు 3**

సమాజంలో అత్యున్నత గౌరవం గురువుల సొంతమని ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం కావలి పెన్షనర్స్ భవనం నందు బిటిఎ 25వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి హాజరైనారు. బిటిఎ సంఘం, ఉపాధ్యాయుల గొప్పతనాన్ని చక్కగా వివరించారు. ఉపాధ్యాయులైన వారు జీవితానికి అంకురం వంటి వారని, విద్యార్థుల జీవితాన్ని అత్యుత్తమంగా తీర్చిదిద్దగలవారని కొనియాడారు. గత ప్రభుత్వంలో టీచర్లు జీతాల కోసం ఎదురు చూసేవారని, నేడు 1వ తేదీనే జీతాలు అందుకుంటున్నారని తెలిపారు. టీచర్లకు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యా శాఖ మంత్రి లోకేష్ నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టేటి రమేష్ మాట్లాడుతూ బీటీఏ సంఘం రాష్ట్రంలో బలమైన సంఘంగా, అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ లోనూ, తెలంగాణ లో కూడా బీటీఏ సంఘం ఒక మహాశక్తిగా ఎదుగుతుందని తెలిపారు. ఒక మహిళను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన ఘనత ఒక బహుజన టీచర్ అసోసియేషన్ కు మాత్రమే దక్కుతుంది అని అన్నారు. రాష్ట్రంలో అనేక జిల్లాలలో సంఘం బలోపేతానికి రాష్ట్ర శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని అదేవిధంగా బి టి ఏ సంఘం ఆవిర్భవించిన నెల్లూరు జిల్లా



సంఘానికి తలమానికంగా పనిచేస్తుందని వారు కొనియాడారు. జిల్లా అధ్యక్షుడు మణి సుబ్బు మాట్లాడుతూ నేటికీ జిల్లాలోని 36 మండలాల్లో క్యాంపెయిన్ నిర్వహించి సభ్యత్వ నమోదు నిర్వహిస్తుందని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మాస ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో అభివృద్ధికి రాష్ట్ర శాఖ సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. రాష్ట్ర నాయకులు విధిగా సంఘ సభ్యత్వ కార్యక్రమాల్లో, మండల కార్యాలయంలో విధిగా పాల్గొని జిల్లాని



ముందు వరుసగా ఉంచాలని, అన్ని మండలాల్లో కాంపెయిన్ నిర్వహించి సత్తా చాటే విధంగా రాష్ట్ర నాయకత్వం మార్గదర్శనం చేయాలని కోరుకోరారు. ఈ సందర్భంగా అనేకమంది రిటైర్డ్ అయిన ఉపాధ్యాయులను, రాష్ట్ర నాయకులను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పల్లం వేణుగోపాల్, రాష్ట్ర కోశాధికారి పి ఆదినారాయణ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముసలయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు వరుసగా మనోజ్ కుమార్, పి లక్ష్మయ్య, కట్టా రమేష్, ఎం.భాస్కర్ , వెంకటేశ్వర్లు మరియు రాష్ట్ర కార్యదర్శులు జిల్లా నాయకులు, జిల్లాలోని అన్ని డివిజన్లోని మండలాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈ రోడ్డును బాగు చేయండి సారు..



**శ్రీకాళహస్తి పెన్ పవర్ , ఆగష్టు 3 :**

శ్రీకాళహస్తి వయా ముచ్చువోలు వెంకటగిరి మార్గమధ్యం ఏం పుత్తూరు దొమ్మరపాలెం మధ్యలో అధ్వానంగా రోడ్డు భారీ గుంతలు తరచూ ప్రమాదాలు ఇటీవలే దొమ్మర పాలెం నుండి ముచ్చువోలు మీదగా పల్లంపేట వరకు రోడ్లు విస్తరించి తారు రోడ్డు ఏర్పాటు.. మార్గమధ్యాన్ని వదిలేసిన అధికారులు.

# శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం బోర్డు ఛైర్మన్ పదవి కోసం గట్టి ప్రయత్నాలు?




**శ్రీకాళహస్తి పెన్ పవర్ , ఆగష్టు 3 :**

శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ పదవి ఎవరికి దక్కుతుందా అని సర్వత్ర చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి చెంచయ్య నాయుడు పేరు గట్టిగా వినిపిస్తున్నారు. కానీలో కొంతమంది బీసీ నాయకులకు ఇవ్వాలని ప్రతిపాదిస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే కూటమి ప్రభుత్వంలో భాగమైన ట్రస్ట్ బోర్డు పగ్గాలు చేపట్టాలని గట్టి ప్రయత్నాలు చేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.



## ఆగస్టు 5 నుంచి 7వ తేదీ వరకు

# శ్రీవారి ఆలయంలో పవిత్రోత్సవాలు

**తిరుమల/పెన్ పవర్/ఆగష్టు 03:**

తిరుమల శ్రీవారి ఆలయంలో ఆగష్టు 5 నుంచి 7వ తేదీ వరకు పవిత్రోత్సవాలు వైభవంగా జరుగనున్నాయి. ఆగష్టు 4న అంకురార్పణతో ఈ ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు, ఉత్సవాల్లో యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్లగానీ తెలియక కొన్ని దోషాలు జరుగుతుంటాయి. వీటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా ఆగమశాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. పవిత్రోత్సవాలు తిరుమలలో 15-16 శతాబ్దాల వరకు జరిగినట్టు ఆధారాలున్నాయి. 1962వ సంవత్సరం నుంచి దేవస్థానం ఈ ఉత్సవాలను పునరుద్ధరించింది. ఉత్సవాల్లో భాగంగా మూడు రోజుల పాటు ఆలయంలోని సంపంగి ప్రాకారంలో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన ఆభరణాలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. ఆగష్టు 5న పవిత్రాల ప్రతిష్ఠ, ఆగష్టు 6న పవిత్ర సమర్పణ, ఆగష్టు 7న పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**ఆర్జితసేవలు రద్దు...:** పవిత్రోత్సవాల్లో ఆగష్టు 4న అంకురార్పణ కారణంగా సహస్రదీపాలంకార సేవను టీటీడీ రద్దు చేసింది. అదేవిధంగా,



ఆగష్టు 5న అష్టదళ పాద పద్మారాధన సేవ, ఆగష్టు 7న తిరుప్పావడ సేవ పాటు పాటు ఆగష్టు 5 నుండి 7వ తేదీ వరకు కల్యాణోత్సవం, ఊంజల్సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు రద్దయ్యాయి.

# గ్రామాభివృది కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం..

## ఎమ్మెల్యే డాక్టర్ పాశిం.సునీల్ కుమార్



**గూడూరు,పెన్ పవర్,జూలై 3**

వాకాడు మండలానికి చెందిన తీరప్రాంతాల గ్రామాలు పూడి, రాయి దొరువు, వైట్ కుప్పం ప్రజలు శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ను వారి నివాసంలో కలసి, తమ గ్రామాలకు సరైన రహదారి సౌకర్యం లేకపోవడం వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులను విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్నికల ప్రచారం సమయంలో ఈ ప్రాంతాలను స్వయంగా సందర్శించానని, అక్కడి రోడ్ల దుస్థితిని తనకు తెలుసని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో దాదాపు రూ.1 కోటి విలువైన ప్రపోజల్స్ ఆధారంగా అవసరమైన ఎస్టిమేషన్లు సిద్ధం చేసి, సంబంధిత విభాగాలకు నిధుల మంజూరుకు ఇప్పటికే పంపినట్లు తెలిపారు. త్వరలోనే పూడి, రాయి దొరువు, వైట్ కుప్పం గ్రామాల్లో రోడ్డు పనులు ప్రారంభమవనున్నట్లు హామీ ఇచ్చారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏ ఆర్ డి సంస్థ చైర్మన్ బషీర్,,పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## రేపు కరెంటు ఆఫీసు వద్ద జరుగు

# ధర్నాను జయప్రదం చేయండి.



**కావలి: పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) ఆగష్టు 3**

వామపక్ష పార్టీల పిలుపు మేరకు స్మార్ట్ మీటర్లను ఇళ్ళకి బిగించవద్దని కోరుతూ పుల్లారెడ్డి నగర్ లోని రెసిడెన్సియల్ శ్రీనిలయం, కే ఆర్ ఎస్ గోల్డ్ హోమ్స్ ఇంకా మరికొన్ని అపార్ట్మెంట్లలో వామపక్ష పార్టీల నాయకులు స్మార్ట్ మీటర్ల వలన వచ్చే ఇబ్బందులను వివరిస్తూ స్మార్ట్ మీటర్ల విధానాన్ని ప్రజలు వ్యతిరేకించాలని చెబుతూ స్మార్ట్ మీటర్ల పై ఈనెల 5వ తేదీన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయం వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జరుగు ధర్నాలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని నాయకులు పులుపునిచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు పసుపులేటి పెంచలయ్య, సిపిఐ నాయకులు డి దర్గా బాబు, సిపిఐ ఎంఎల్ నాయకులు ఎల్ లక్ష్మారెడ్డి, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల విధానం తీసుకుని వచ్చి ఇళ్లకు, షాపులకు, అపార్ట్మెంట్లకు బిగించి ప్రజల వద్ద నుండి కరెంటు చార్జీల పేరుతో ఎక్కువ డబ్బులు గుంజి ఆదాని కి లాభాలు చేకూర్చే పనిలో ఉన్నారని ఈ స్మార్ట్ మీటర్ల వలన ప్రజల పై వేల రూపాయలు భారం పడుతుందని ఇప్పటికే కరెంటు చార్జీల భారం ప్రజలపై 16 వేల కోట్ల రూపాయలు పడిందని పెరిగిన కరెంటు బిల్లులు కట్టలేక ప్రజలు సతమతమవుతున్నారని ఇప్పుడు మరల స్మార్ట్ మీటర్ల విధానం తీసుకొచ్చి ప్రభుత్వం ప్రజలపై బారాలపై భారాలు మోపడం ఎంతవరకు న్యాయమని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లను ట్రూఅప్ కరెంటు చార్జీలను వ్యతిరేకించిన ప్రస్తుత ప్రభుత్వం, నాయకులు ఇప్పుడు గత ప్రభుత్వ విధానాలను అమలు చేయడం ఏమిటని కరెంటు చార్జీలను పెంచబోమని గతంలో చెప్పిన ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానం అమలు చేయకుండా మంచి పరిపాలన అని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్మార్ట్ మీటర్ల ను ఇళ్లకు బిగించే విధానాన్ని మానుకోవాలని ట్రూ ఆప్ సర్దుబాటు చార్జీల పేరుతో పెంచిన కరెంటు చార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలపై భారాలు మోపితే పోరాటాలు ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు జి మధుసూదనరావు, సిపిఐ నాయకులు నరసింహం, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో ఆగస్టు 11న ప్రజా పరిష్కార వేదిక



**శ్రీకాళహస్తి పెన్ పవర్, ఆగష్టు 3 :**

శ్రీకాళహస్తిలో ఆగష్టు 11వ తేదీన నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్య పరిష్కార వేదికను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. శనివారం జరిగిన అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో రైతులు పలు సమస్యలపై ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, కలెక్టర్ వెంకటేశ్వర్ దృష్టికి తీసుకువచ్చారు. రైతులు రెవెన్యూ సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చారని వాటిని పరిష్కార నిమిత్తం గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నామన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి

**తిరుపతి/పెన్ పవర్/ఆగష్టు 03**

ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆగష్టు 4 వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చుని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ శ్రీమతి ఎన్.మౌర్య ఐఏఎస్ గారు తెలియజేశారు.

గమనిక: అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.



# సుంకర అంజమ్మ నేత్రదానం





**కావలి: పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 3**

కావలి పట్టణం రాజీవ్ నగర్ లో నివాసముంటున్న పట్టణ వైసీపీ నాయకులు సుంకర దయాకర్ రెడ్డి తల్లి సుంకర అంజమ్మ ( 82) వృద్ధాప్యంతో మరణించగా, ఆమె చివరి కోరిక మేరకు ఆమె నేత్రాలను కావలి రెడ్ క్రాస్ సహకారంతో దానం చేశారు. ఎల్వి ప్రసాద్ ఐ హాస్పిటల్ టెక్నీషియన్ సునీల్ ఆమె కార్నియాలను సేకరించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ, తమ తల్లి నేత్ర మరియు అవయవ దానాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండేదని, 20 సంవత్సరాల క్రితమే కావలి రెడ్ క్రాస్ కు నేత్రదాన ప్రతిజ్ఞ పత్రాన్ని అందజేసిందని పేర్కొన్నారు. కాగా అంతర్జాతీయ అవయవదాన దినోత్సవం రోజున నేత్రదానం చేసే అవకాశం ఆమెకు లభించిందని, ఆమె మరణానంతరం మరో ఇద్దరు కార్నియా అంధులకు చూపు కల్పించడం తమకు సంతోషం కలిగిస్తుందని వివరించారు. జిల్లా రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరిరెడ్డి, కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్, జూనియర్ రెడ్ క్రాస్ కన్వీనర్ గాదిరెడ్డి హరనాథ్ దయాకర్ రెడ్డికి ప్రశంసాపత్రాన్ని బహుకరించారు. ఇది కావలి రెడ్ క్రాస్ ద్వారా జరిగిన 142వ నేత్రదానమని వారు తెలిపారు. కావలి రెడ్ క్రాస్ నేత్రదాన విభాగం ఇంచార్జి ఇలింద్ర శ్రీవాణి దయాకర్ రెడ్డి కుటుంబసభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పలువురు వైసీపీ నాయకులు, పూర్వ ఏబీవీపీ కార్యకర్తలు నేత్రదాత సుంకర అంజమ్మ భౌతికకాయానికి నివాళులర్పించారు.

## శుభప్రద కమ్యూనిటీ భవనంలో ప్రపంచ స్నేహితుల దినోత్సవం



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఆగస్టు 03**

ప్రపంచ స్నేహితుల దినోత్సవం సందర్భంగా స్థానిక శుభప్రద కమ్యూనిటీ భవనం నందు మహంకాళి వెంకట శేషయ్య ఆధ్వర్యంలో లతన క్లబ్స్, ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ , పెన్షనర్స్ అసోసియేషన్ మిత్రులతో కలిసి ప్రముఖ ఆర్ఎంపీ డాక్టర్ హనుమంతరావు, కొల్లా వెంకయ్య లను మహంకాళి వెంకట శేషయ్య వారి మిత్ర బృందం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన చిరకాల మిత్రులు ఇద్దరినీ ప్రపంచ స్నేహితుల దినోత్సవ సందర్భంగా సన్మానం చేయడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ తహసీల్దార్ రంగనాథం, రిటైర్డ్ లెక్చరర్ డాక్టర్ డాక్టర్ కంచర్ల సుబ్బారావు, ఓరుగంటి ప్రసాద్, రిటైర్డ్ టీచర్ సముద్రాల సుబ్రహ్మణ్యం, ప్రముఖ వ్యాపారవేత్త తాతా శ్రీనివాసులు, గుంజి నాగభూషణం, డాక్టర్ షాకీర్ లు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యట నా? సినిమా సెట్టింగ్ గా!

### రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సైదా

**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 3**

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దర్శిలో జరిపిన పర్యటన సినిమా సెట్టింగ్ ను తలపిస్తోందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సైదా తీవ్రంగా విమర్శించారు ఆదివారం నాడు ఆయన పొదిలిలో మాట్లాడుతూ చంద్రబాబు పర్యటనపై విమర్శలు గుప్పించారు వాస్తవానికి చంద్రబాబు దర్శి ప్రాంతంలో జరిపిన రైతు సుఖీభవ పర్యటన కాదని, అది కేవలం రైతు శోక భవ కార్యక్ర మనీ సైదా ఆక్షేపించారు దర్శి లో ముఖ్యమంత్రి జరిపిన పర్యటన రైతుల్లో ఏమాత్రం భరోసా నింపలేదని సైదా అన్నారు 76 లక్షల మంది రైతులకు బ్యాంకు అకౌంట్లో అన్నదాత సుఖీభవ, ప్రధానమంత్రి కిసాన్ నిధులు జమ చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి భారీగా కోతలు విధించి కేవలం 46 లక్షల మందికి మాత్రమే అర్హులుగా తేల్చారని సైదా విమర్శించారు ఇది ప్రభుత్వం చేసిన మోసపూరిత చర్యగా సైదా అభివర్ణించారు ఒక్క ప్రకాశం జిల్లాలోనే ఐదు లక్షల మందికి పైగా చిన్న, సన్న కారు రైతులు ఉండగా, వారిలో కేవలం రెండు లక్షల 65 వేల 317 మంది రైతులకు మాత్రమే రైతు భరోసా నిధులను జమ చేశారని, ఇది ఎంత మేరకు న్యాయమని సైదా ప్రశ్నించారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన ప్రసంగంలో రైతులకు బుజ్జగింపులు, మోసపూరిత వాగ్దానాలు చేశారే తప్ప, పొగాకు మిర్చి రైతులు గిట్టుబాటు ధరలు లేక రోడ్డు ఎక్కి ఆందోళన చేసిన విషయాలను ప్రస్తావించకపోవడం చంద్రబాబుకు రైతుల పట్ల ఏమాత్రం ప్రేమానురాగాలు ఉన్నాయో ఇట్టే తెలుస్తుంది అన్నారు పశ్చిమ ప్రాంతానికి సస్యశ్యామలం చేసే వెలుగొండ ప్రాజెక్టు అంశాన్ని కూడా ముఖ్యమంత్రి ప్రస్తావించకపోవడం ఏమిటని సైదా ప్రశ్నించారు రైతులను ఆదుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని సైదా తీవ్రంగా విమర్శించారు.



## భోగినేని కాశీరావు పుట్టినరోజు వేడుకలు

### జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ మెంబర్.....





**సీతారాంపురం పెన్ పవర్ఆగస్టు 03.**

జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ మెంబర్ ఉదయగిరి నియోజకవర్గ జనసేన నాయకుడు భోగినేని కాశీరావు పుట్టినరోజు వేడుకలు సీతారామపురం మండల కేంద్రంలో మండల జనసేన నాయకుడు భోగినేని కాశిరత్తయ్య (గాంధీ) ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. వందలాదిమంది కూటమి కార్యకర్తలు నాయకుల మధ్య భారీ కేకు ను కట్ చేసి స్వీట్లు పెట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంలో పలు సమస్యలు కారణంగా బాధపడుతున్న అనేక మందికి ఆర్థికంగా సహాయపడుతూ భోగినేని కాశీ రావు అండగా ఉంటున్నారని, గ్రామస్థాయి నుండి జనసేన పార్టీ బలోపేతానికి తీవ్ర కృషిచేసి రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు పొందిన నాయకుడు బోగినేని కాశీ రావు అని కొనియాడారు. ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి వచ్చి రాజకీయాలకే వన్నె తెచ్చిన గొప్ప నాయకుడు భోగినేని కాశీ రావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ వెంగళశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ సోమనబోయిన రాజశేఖర్, సీనియర్ నాయకులు నేలటూరు జాషువా, షేక్ బాబు, పెద్ద గౌస్, తమ్మిశెట్టి వెంకటరమణయ్య, పసుపులేటి వికాస్ బాబు, నారిశెట్టి అల్లూరయ్య, తోట ఏడుకొండలు, తోట మనోజ్, తోట మాల్యాద్రి, కొత్త జగదీష్, రాజేష్, కిరణ్, జన సైనికులు రమేష్ భాస్కర్, వెంకటేష్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సూళ్లూరుపేట లో అట్టహాసంగా ప్రారంభమైన మహాసభలు

### ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ




**సూళ్లూరుపేట, పెన్ పవర్, ఆగస్టు 3**

సూళ్లూరుపేటలో భారత కమ్యూనిస్టు పార్టీ తిరుపతి జిల్లా ద్వితీయ మహాసభలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. సీపీఐ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ, డప్పులు, భజన బృందాలతో పట్టణ వీధుల్లో ఊరేగింపుగా సాగింది. ఆర్టీసీ బస్టాండ్ వద్ద జరిగిన బహిరంగ సభలో సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నారాయణ మాట్లాడుతూ ఈ మహాసభలు అటు అంతర్జాతీయ ఇస్రో కి ఇటు శ్రీ సిటీ మధ్యన సూళ్లూరుపేట లో జరగడం సంతోషం గా ఉంది అన్నారు. జాతీయ మహాసభలు సెప్టెంబర్ 17న జరుగుతాయని, ఈ మహాసభల ముఖ్య ఉద్దేశం ఈ దేశంలోని దారిద్ర్యాన్ని ఎలా నిర్మూలించాలి, మతసామరస్యాన్ని ఎలా కాపాడాలి, ప్రజాస్వామ్యాన్ని ఎలా కాపాడాలి అని తెలిపారు. మోడీ పాలనలో ప్రజాస్వామ్యం ధ్వంసమవుతోంది. ఎన్నికల కమిషన్ ప్రధాని చెప్పినట్టు పని చేస్తోంది. మతాల మధ్య చిచ్చుపెట్టి దేశాన్ని విడగొట్టే పని చేస్తున్నాడు అని తీవ్రంగా విమర్శించారు. మోడీ దేశపు ప్రతిపక్షాలను లెక్కచేయడు, కానీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాటలంటే మాత్రం భయపడతాడు. ఆయనకి బానిసగా మారిపోయాడు అని నారాయణ మండిపడ్డారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**తిరుపతి/పెన్ పవర్/ఆగస్టు 3 :**



శ్రీ వినాయక సాగర్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం స్థానిక కరకంబాడి రోడ్డు మార్గంలోని వినాయక సాగర్ పార్క్ ఆవరణలో జరిగిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. సంకల్ప హాస్పిటల్ డాక్టర్ లావణ్య, వైద్య సిబ్బంది సోమేశ్వరరావులచే జనరల్ చెకప్, భార్గవి డెంటల్ హాస్పిటల్ డాక్టర్ భార్గవి,వైద్య సిబ్బందిచే దంత వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. సుమారు 200 మంది పైగా వాకర్సు ఈ వైద్య శిబిరంలో పాల్గొని ఉచితంగా వైద్య సేవలు పొందారు. వృద్ధాప్యంలో ఉన్న వ్యక్తులు తీసుకోవలసిన ఆహారపు అలవాట్లను గురించి డాక్టర్ లావణ్య, దంత సంబంధిత జాగ్రత్తల గురించి డాక్టర్ భార్గవి ఉదాహరణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు సాంబశివారెడ్డి కృష్ణమూర్తి రామకృష్ణారెడ్డి చంద్రారెడ్డి రామమూర్తి రాజు వెంకట్ రాయల్ సాయి కృష్ణమరాజు చిట్టి బాబు బసవయ్య శివారెడ్డి సుకుమార్ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## నాయకులకు కార్యకర్తలకు అండగా మాజీ ఎమ్మెల్యే అన్నా



**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ అక్టోబర్ 3**

నియోజకవర్గంలో నూతన రాజకీయ వరవడికి గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి అన్నా వెంకట రాంబాబు నాంది పలుకుతున్నారని మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా ఇన్చార్జి రఫీ ఓ ప్రకటన తెలిపారు. ప్రస్తుత రాజకీయాలకు భిన్నముగా నూతన రాజకీయ వ్యవస్థకి ఆయన ఆదర్శమని అన్నారు. అధికారం లేనప్పటికీ నియోజకవర్గంలో విస్తృస్తాయి పర్యటనలు చేయడం, కులాలకు మతాలకు అతీతంగా ఆత్మీయంగా పలకరించడం ఆయనకు ఎవరు సాటిలేరని పేర్కొన్నారు.

నియోజకవర్గ స్థాయిలో ఏ చిన్న కార్యకర్తకు ఆపద వచ్చిన అండగా ఉండడం ఆయన నైజం అని తెలిపారు. కులాలు మతాలకు అతీతంగా శుభ, అశుభ కార్యక్రమాలలో పాల్గొంటూ అందరి అభిమానం పొందుతున్నారని అన్నారు. నిరంతరం కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గస్థాయిలో నాయకుడు అంటే ఇలా ఉండాలి అని నియోజకవర్గంలో ప్రతి ఒక్కరు చర్చించుకోవడం అభినందనీయం అని రఫీ తెలిపారు.

## 20 సూత్రాల పథకం అమలు చైర్మన్ లంకా దినకర్‌ను కలిసిన కొండిశెట్టి వెంకటరమణయ్య



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 3**

ఒంగోలులోని జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో 20 సూత్రాల పథకం అమలు చైర్మన్ లంకా దినకర్ ను కనిగిరి నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి కొండిశెట్టి వెంకటరమణయ్య ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు టీవీ మాధవ్ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఆగస్టు 7న జిల్లా లోని బిజెపి నాయకులు మరియు కార్యకర్తలను కలుసుకునుటకు ఒంగోలు పర్యటనకు విచ్చేయుచున్న సందర్భంగా చేపట్టవలసిన ఏర్పాట్లపై చర్చించినట్లు కొండిశెట్టి వెంకట రమణయ్య తెలిపారు.

## అభయ - ది డెస్టినీ ఆఫ్ యూనివర్స్ పుస్తక ఆవిష్కరణ

### పుస్తక రచయిత్రి అనతకు శుభాకాంక్షలు తెలిపిన ఏపీ హైకోర్టు న్యాయవాది సంగమేశ్వర రావు

**మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఆగస్టు 3**

ప్రముఖ పుస్తక రచయిత్రి అనిత రాసిన అభయ - ది డెస్టినీ ఆఫ్ యూనివర్స్ పుస్తకావిష్కరణ కార్యక్రమం మార్కాపూర్ పట్టణంలోని స్థానిక నెహ్రూ బజారులో గల తన కార్యాలయంలో ఆదివారం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాది,ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు తోట సంగమేశ్వర రావు (సంగమ్) హాజరై పుస్తకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఏపీ హైకోర్టు న్యాయవాది సంగమేశ్వర రావు మాట్లాడుతూ అభయఅనే పదం ధైర్యానికి,నమ్మకానికి ప్రతీక అని తెలిపారు. కేవలం ఒక వ్యక్తి సొంతానికి మాత్రమే పరిమితం కాక ఇతరులకు కూడా ధైర్యాన్ని నమ్మకాన్ని ఇచ్చేటువంటి పదమని పేర్కొన్నారు. విశ్వం మొత్తానికి అభయపూరితమైనటువంటి స్థితిని చేరుకోవడం విశ్వం యొక్క గమ్యమని సూచించారు. మహిళలు పురోగమన పూర్వక రచనలు చేయడం చాలా అవసరమని, అలా ముందుకు వచ్చిన డాక్టర్ అనిత కి అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత అనిత,లెక్చరర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## ఏపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షునిగా

# తోట శ్రీనివాసులు ఏకగ్రీవ ఎన్నిక

### ఎన్నికల అధికారి రాష్ట్ర కౌన్సిలర్ పి రాజకుమార్







**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు3**

ఏపీటీఎఫ్ సి యస్ పురం మండల శాఖ ఎన్నికలు సి యస్ పురం లోని వడ్డెపాలెం స్కూల్లో ఏకగ్రీవంగా జరిగి నూతన కమిటీ ని ఎన్నుకొన్నట్లు ఎన్నికల అధికారి రాష్ట్ర కౌన్సిలర్ పి రాజ్ కుమార్ తెలిపారు. నూతన అధ్యక్షులు గా తోట శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు గా టీ లక్ష్మీ నారాయణ, ఏ సాయి కుమార్, డి పున్నమ్మ, ప్రధాన కార్యదర్శిగా జె యస్ ఆనంద్ బాబు, కార్యదర్శులు గా బి శ్రీనివాసులు, బత్తుల రవీంద్ర, గండి సురేష్, షేక్ రెహానా, జిల్లా కౌన్సిలర్స్ గా చౌడం చంద్ర శేఖర్, కె చెన్నయ్య, జి పుల్లయ్య, జి రామక్రిష్ణ, సి హెచ్ సునీతా దేవి, బి చిన్న నారాయణ, ఇండ్ల ప్రసాద్, ఆడిట్ కమిటీ సభ్యులు గా యస్ వహీద్, యం మధుబాబు, జి రవీంద్ర బాబు, పి అరుణ, ఈ చాంద్ బాషా , కార్యవర్గ సభ్యులు గా ముప్పాళ్ళ ప్రసాద్, ఆర్ సుబ్బయ్య, పెంచల నరసయ్య, యన్ వి నారాయణ, టీ రమేష్, సయ్యద్ సల్మా, యం నాగమణి, యం షరీఫ్ అహమ్మద్, విష్ణు , యన్ గంగాధర్ ఏకగ్రీవం గా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ రోజు వడ్డెపాలెం స్కూల్లో ఏపీటీఎఫ్ నూతన కౌన్సిల్ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాసులు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ఉద్యమం తప్ప వేరే మార్గం ఏమి లేదని రాబోయే రోజుల్లో ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వెంటనే 30% మధ్యంతర భృతి చెల్లించాలని, పెండింగ్ బకాయిలు చెల్లించాలని, పి ఆర్ సి కమిటీ నియామకం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం విజయవంతం గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సి ఎస్ పురం యంఈఓ జె ప్రసాద రావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సర్వీసు కోసం ఏపీటియఫ్ చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు. సమావేశం లో పాల్గొన్న సి యస్ పురం యంఈఓ 2 రాజాల కొండారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల కోసం ఏపీటియఫ్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సర్వీస్ ఇవ్వడం గొప్ప విషయం అని తెలిపారు. ఈ సమావేశంలో మండలం లోని హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు యస్ యం షరీఫ్, ఒంగోలు వెంకటేశ్వర్లు, షేక్ ఖాదరున్నిస బేగం, కేశినేని వెంకటేశ్వర్లు, మండల ఏపీటీఎఫ్ నాయకులు , మండలం లోని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పన్నులు సకాలంలో చెల్లించి, పట్టణ అభివృద్ధికి తోడ్పడాలి

### పొదిలి మునిసిపల్ కమిషనర్ నారాయణరెడ్డి





**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 3**

పొదిలి పురపాలక సంఘానికి సకాలంలో పనులు చెల్లించడం ద్వారా పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని పొదిలి నగర పంచాయతీ కమిషనర్ కేఎల్ నారాయణరెడ్డి కోరారు ఆదివారం నాడు ఆయన పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు ఈ సందర్భంగా కమిషనర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలో వివిధ అభివృద్ధి పనులను జరిపిస్తున్నామని చెప్పారు పట్టణంలో అక్రమ నీటి కనెక్షన్లు కలిగి ఉన్నవారు వెంటనే తమ కనెక్షన్లను అవసరమైన డిపాజిట్లు చెల్లించి, క్రమబద్ధీకరించుకోవాలని కమిషనర్ నారాయణరెడ్డి సూచించారు లేకుంటే అక్రమ కనెక్షన్ దారుల నీటి కనెక్షన్లను తొలగించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే డిపాజిట్లు చెల్లించని అక్రమ నీటి కనెక్షన్లు కలిగిన వారి కనెక్షన్లను తొలగించే ప్రక్రియ చేపట్టడం జరిగిందని ఆయన చెప్పారు పురపాలకు సంఘానికి ఇంటి పన్నులు నీటి పనులు తదితర వాటిని సకాలంలో చెల్లించి, పట్టణ అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ నారాయణరెడ్డి ప్రజలకు కోరారు

## ఎమ్మెల్యే అశోక్ రెడ్డి సహకారంతో కంభం మార్కెట్ యార్డుకు అభివృద్ధి అభివృద్ధికి కృషి చేస్తా..!!

### కంభం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భూపాల్ రెడ్డి

### నూతన మార్కెట్ యార్డ్ చైర్మన్ భూపాల్ రెడ్డితో పెన్ పవర్ విలేకరి ప్రత్యేక ఇంటర్వ్యూ

**బెస్తవారిపేట, పెన్ పవర్ ఆగస్టు3**

గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సహకారంతో కంభం వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని కంభం, బెస్తవారిపేట, అర్ధవీడు మండలాల రైతుల అభివృద్ధి కృషి చేస్తానని నేడు నూతన చైర్మన్ గా పదవి ప్రమాణ స్వీకారం చేయుచున్న పూనూరు భూపాల్ రెడ్డి బెస్తవారిపేట టిడిపి కార్యాలయంలో పెన్ పవర్ విలేకరులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా భూపాల్ రెడ్డి మాట్లాడుతూ కంభం మార్కెట్ కమిటీ పరిస్థితులు సానుకూలంగా లేనప్పటికీ వాటిని చక్కదిద్ది రైతులకు ఉపయోగపడే విధంగా శీతల గిడ్డంగుల నిర్మాణం, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. అదేవిధంగా పశువుల సంబంధించి అన్ని రకాల సంతలు ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు, పశు పోషకులకు ఉపయోగపడే విధంగా తయారు చేస్తానన్నారు. ఎమ్మెల్యే తర్వాత మరింత అభివృద్ధి చేసేందుకు నాకు అవకాశం ఉందని తప్పకుండా రైతాంగానికి చేదోడు మొదటిగా ఉండే విధంగా ప్రభుత్వ పథకాలను తీసుకెళ్లి వారి ఆర్థిక అభివృద్ధి కృషి చేస్తానన్నారు. మండల టిడిపి అధ్యక్షులు, అక్కపల్లి గ్రామ సర్పంచ్ సో రెడ్డిమోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారం వచ్చిన తర్వాత ప్రజలు ఒక మంచి ప్రభుత్వాన్ని చూస్తున్నారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేస్తూ చంద్రబాబు నాయుడు ముందుకు వెళ్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో మాదిరి కాకుండా ఒకేసారి వృద్ధులు వికలాంగులు వితంతువులకు 1000 రూపాయలు పించను పెంచిన ఘనత తమ పార్టీ దే అన్నారు. పాఠశాలలో చదువుతున్న ప్రతి బిడ్డకు తల్లికి వందనం నిధులు ప్రభుత్వం వారి



ఖాతాలో జమ చేసిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తంగా పీఎం కిసాన్ రైతు చేయూత కార్యక్రమంలో ప్రతి రైతుకు ?7,000 జమ అయ్యాయన్నారు. ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మహిళా శక్తి పేరుతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళలకు ఇచ్చిన హామి ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి రానుందని వివరించారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని సంక్షేమానికి అభివృద్ధి కట్టుబడిన పార్టీగా ప్రజాభిమానం చూరగొనడంలో ముందుంది అన్నారు. సోమవారం అధికారికంగా మార్కెట్ యార్డ్ చైర్మన్గా బాధ్యతలు బాధ్యతలు చేపడుతున్న పూనూరు భూపాల్ రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవానికి బేస్తవారిపేట మండలం తో పాటు కంభం, అర్ధవీడు మండలం చెందిన టిడిపి కార్యకర్తలు అభిమానులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు మోహన్ రెడ్డి తెలిపారు.

## అన్ని దినపత్రికలు అందు బాటులో శాఖ గ్రంధాలయం ప్రసన్నకుమారి



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 3**

గిద్దలూరు శాఖ గ్రంధాలయంలో అన్ని దినపత్రికలు దాతల సహకారంతో అందుబాటులోకి తేవడం జరిగిందని గ్రంథ పాలకురాలు ప్రసన్న కుమారి తెలిపారు. దినపత్రికలు పాఠకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు గిద్దలూరు పట్టణంలోని సూర్య విద్యానికేతన్ పాఠశాల వారు హిందూ ఇంగ్లీష్ దినపత్రికను విశ్వభారతి పాఠశాల హన్స్ ఇండియా ఇంగ్లీష్ దినపత్రికను గీతాంజలి పాఠశాల సూర్య దినపత్రికను సాయి టెక్నో పాఠశాల వార్త దిన పత్రికలకు వార్షిక చెందాను చెల్లించి గ్రంధాలయాని సమర్పిస్తున్నారనితెలిపారు. వీరిని ప్రోత్సహించిన గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు, ట్రెజరర్ బి.రామిరెడ్డి బి.ఓబులేసు పి. వెంకట్రామిరెడ్డి విశేషమైన కృషితో గ్రంథాల యమునకు దినపత్రికలు రావటం జరిగిందన్నారు. గిద్దలూరు లోని శాఖా గ్రంథాలయ ఆధ్వ ర్యంలో ప్రతి ఆదివారం చదవడం మాకిష్టం కార్య క్రమంలో భాగంగా ఆదివారం నాడు తెలుగులో సరళంగా చదవటంపై పోటీలు నిర్వహించగా పోటీల్లో విజేతలైన విద్యార్థులు సీనియర్స్ విభాగంలో మొదటి బహుమతి జెస్మిత రెండో బహుమతి దివ్య మూడో బహుమతి హర్షిత లు కైవసంచేసుకున్నారు. జూనియర్స్ విభాగంలో మొదటి బహుమతి యోక్షిత రెండవ బహుమతి భవ్య గీత మూడవ బహుమతి రిశ్వంత్ సాయి లతోపాటు కన్సోలేషన్ బాహుమతులను విశ్రాంత పంచాయితీ సెక్రటరీ నారాయణ రెడ్డి తన సొంత నిధుల తో బహుమతులను అందజేశారు. శ్రావణమాసం శుభ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులు ఏ బాల వెంకటేశ్వర్లు సొంత నగదుతో బాల బాలి కలకు స్వీట్స్ పండ్లను పంపిణి చేశారు ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు ఎన్ ప్రసన్న కుమారి గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బి రామిరెడ్డి కార్యదర్శి ఎస్ డి.ఫరూఖ్ విశ్రాంత పంచాయతి సెక్రటరీ డి.నారాయణ రెడ్డి తెలుగు ఉపాధ్యాయులు ఏ. బాల వెంకటేశ్వర్లు ఏ. వెంకట వేణు గోపాల్ సాయి కృష్ణా తది తరులుపాల్గొన్నారు.

## శ్రీ నారాయణస్వామికి భక్తిశ్రద్ధలతో పూజలు







**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 3**

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానంలో స్వామివారికి భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అభిషేకోత్సవం, గోపూజ, మహా నైవేద్యం అర్చకుల వేదమంత్రాల నడుమ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భముగా అర్చకులు మంకాళ ప్రసాద్ శర్మ పంచామృతాలతో స్వామివారి మూల విరాట్ మరియు శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తి ఉత్సవమూర్తులను అభిషేకం పట్టు వస్త్రాలతో పూలమాలలతో అలంకరణ చేసి శ్రీ నారాయణ స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు, శ్రీ నారాయణ స్వామి దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భజంత్రీల మేళతాళాల నడుమ వేదమంత్రాలతో గోశాలలో గోపూజ కార్యక్రమం,ఆలయ ఆవరణం చుట్టూ ప్రదక్షిణలు చేసి పొంగలిని మహా నైవేద్యంగా స్వామివారికి సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా అర్చకులు భక్తులను గోత్రనామాలతో ఆశీర్వదించి పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు తదుపరి భక్తులకు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాలకు భక్తులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సంక్షేమం, అభివృద్ధి సీఎం చంద్రబాబు తోనే సాధ్యం బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు





**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 3**

ప్రజల సంక్షేమం అభివృద్ధి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు పేర్కొన్నారు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం మండలంలోని చెర్లోపల్లి గ్రామపంచాయతీ పరిధిలోగల బూత్ నెంబర్లు 72,73 లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంను కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేదల కళ్ళల్లో ఆనందం చూడడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు సూపర్ సిక్స్ పథకం అమలులో భాగంగా చేపట్టిన తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు త్వరలో ఉచిత బస్సు సౌకర్యం అమలు చేస్తారని తెలిపారు అనంతరం ప్రజల అభిప్రాయాలను, సమస్యలను ప్రత్యేక యాప్ లో నమోదు చేశారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జి కోనంగి వెంకట కొండయ్య, యూనిట్ ఇన్చార్జి కామన బోయిన వెంకటస్వామి, గ్రామ పార్టీ అధ్యక్షులు కేతనబోయిన తిరుపతయ్య, చింతం నాగభూషణం, ధనెంకుల నాగరాజు, కేతనబోయిన పెద్దయ్య, గుజ్జుల తిరుపతయ్య, కేతనబోయిన రాధాకృష్ణ, కామనబోయిన రమణయ్య, కేతన బోయిన చిన్న పెద్దయ్య, అంగలకుర్తి తిరుపాలు, కేతనబోయిన రోశయ్య, కేతనబోయిన వెంకటయ్య, చింతం రోశయ్య, పొట్టి పోగు తిరుపాలు, పొట్టిపోగు ఆదయ్య, మన్నం రామయ్య, అంగలకుర్తి దేవయ్య తదితరులు పాల్గొన్నారు


## నాగిశెట్టి వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఉగ్ర



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 3**

మండలంలోని వి బైలు గ్రామంలో నాగిశెట్టి మధుబాబు శిరీషల వివాహ వివాహ కార్యక్రమానికి కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు అలాగే కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ కదిరి పార్థసారథి వివాహ కార్యక్రమంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు మాజీ సర్పంచులు నాగిశెట్టి చినమాల కొండయ్య సారె వెంకట సుబ్బయ్య దొర తిరుపతయ్య మండలంలోని పలు గ్రామాలకు చెందిన నాయకులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

## వివాహ ఆహ్వాన పత్రిక అందజేత



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 3**

ఈనెల 14వ తేదీన జరిగే తమ కుమారుడు నితిన్ రెడ్డి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోవిలంపాడు గ్రామానికి చెందిన దుగ్గిరెడ్డి జయరెడ్డి ఆదివారం కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ%ఇ% కరస్పాండెంట్ కదిరి పార్థసారథి గారిని శీలంవారిపల్లి లో వారి స్వగృహం నందు కలిసి వివాహ ఆహ్వాన పత్రిక ను అందజేశారు.

## తల్లిపాలు బిడ్డకు సంజీవినిలా పనిచేస్తాయి



పొన్నలూరు పెన్ పవర్ ఆగస్టు 3: మండల కేంద్రమైన పొన్నలూరులో ఆదివారం తల్లిపాలు వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా పొన్నలూరు గ్రామంలో ఇంటి%ళి%టికి తిరిగి తల్లి పాల గురించి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలు మధురవాణి , గౌస్య గృహ సందర్శన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు సంజీవనిల పనిచేస్తాయని అమ్మపాలు అమృతంలా ఉంటాయని అన్నారు. తల్లిపాలు కేవలం చిన్నారి ఎదుగుదలకే కాకుండా రోగనిరోధక శక్తి పెంపొందేందుకు అవి ఎంతో దోహదపడతాయనీ అన్నారు.. ప్రస్తుత రోజుల్లో కొందరు తల్లిపాలు ఇచ్చేందుకు తిలోదకాలిస్తున్నారనీ ఈ ధోరణితో కలిగే దుష్ప్రభావాలు ఎదురయ్యే ఆరోగ్య సమస్యలను పసిగట్టలేకపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిడ్డల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి వ్యక్తి మృతి

**క్రైమ్ న్యూస్ ఒంగోలు పెన్ పవర్ జూలై 3**



గుర్తుతెలియని వ్యక్తి రైలు కింద పడి మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి ఒంగోలు సూరారెడ్డిపాలెం మధ్య చోటు చేసుకుంది. జి ఆర్ పి ఎస్ ఐ కే మధుసూదన్ రావు తెలిపిన వివరాల మేరకు మృతి చెందిన వ్యక్తి సుమారు 40 నుండి 45 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉంటుందని మృతుని ఒంటిపై పింక్ కలర్ టీ షర్టు నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నాడు అని తెలిపారు. మృతుని జేబులో ఎం నిడమానూరు నుండి ఒంగోలు ప్రయాణించినట్లు బస్సు టికెట్ ఉందని తెలిపారు. మృతుని మృతుని వద్ద ఎటువంటి వివరాలు దొరకలేదని తెలిపారు. వివరాలు తెలిసిన వారు ఎవరైనా 9440 627 647 నంబర్కు తెలియజేయాలని తెలిపారు.

# నేడు గిద్దలూరులో పదవులకు ప్రమాణ స్వీకారం చేయనున్న కొమరోలు మండల కూటమి పార్టీల నేతలు

**గిద్దలూరు మార్కెట్ యార్డులో వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి తో పాటు ముగ్గురు డైరెక్టర్లుగా బిజ్జాల తిరుమలరెడ్డి ,షేక్ హసీనా, గజ్జలకొండ నారాయణలకు అవకాశం కల్పించిన గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక రెడ్డి.**

**అవకాశం కల్పించిన ఎమ్మెల్యే అశోక రెడ్డికి, సహకరించిన కొమరోలు సహకార సంఘం చైర్ పర్సన్ ముత్తుముల సంజీవరెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్న నేతలు.**

**ప్రమాణ స్వీకార మహోత్సవానికి భారీగా తరలి వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకున్న కూటమి పార్టీల నేతలు కార్యకర్తలు.**










**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 3.**

గిద్దలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గా ఎంపికైన కొమరోలు మండలం రాజుపాలెం గ్రామానికి చెందిన మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గోడి ఓబుల్ రెడ్డి, డైరెక్టర్లుగా ఎంపికైన కొమరోలు మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన , టిడిపి మండల కన్వీనర్ బిజ్జాల తిరుమలరెడ్డి, హనుమంతురాయునిపల్లి గ్రామానికి చెందిన నియోజకవర్గ తెలుగు మహిళా నాయకురాలు షేక్ హసీనా, కొమరోలు కు చెందిన జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గజ్జలకొండ నారాయణ ఈనెల 4వ తేదీ సోమవారం గిద్దలూరు లోని మార్కెట్ యార్డులో పదవులకు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సిఫారసు తో గిద్దలూరు మార్కెట్ యార్డు పాలక వర్గంలో కొమరోలు మండలానికి వైస్ చైర్మన్ తో పాటు మూడు డైరెక్టర్ల పదవులను కల్పించారు. కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు రాజుపాలెం గ్రామానికి చెందిన గోడి ఓబుల్ రెడ్డికి గిద్దలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పదవి, తెలుగు మహిళా నాయకురాలు హనుమంతరాయపల్లి గ్రామానికి చెందిన షేక్ హసీనా, మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బిజ్జాల తిరుమలరెడ్డి, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొమరోలు గ్రామానికి చెందిన గజ్జలకొండ నారాయణ కు డైరెక్టర్ల పదవులు వరించాయి. గిద్దలూరు ,కంభం మార్కెట్ యార్డ్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు డైరెక్టర్లుగా ఎంపికైన నేతలు ఈనెల 4వ తేదీన గిద్దలూరు లోని మార్కెట్ యార్డ్ ఆవరణలో జరిగే ప్రమాణ స్వీకార మహోత్సవ వేడుకలలో పదవులకు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆ మేరకు గిద్దలూరు మార్కెట్ యార్డ్ లో ఏర్పాట్లు చేస్తున్నారని ,గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో



జరిగే కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాల వీరాంజనేయులు తో పాటు జిల్లాలోని పలువురు శాసనసభ్యులు కూటమి పార్టీల ముఖ్య నేతలు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారని కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొమరోలు సహకార సంఘం చైర్ పర్సన్ ముత్తుముల సంజీవరెడ్డి తెలిపారు. గిద్దలూరు మార్కెట్ యార్డు పాలకవర్గంలో కొమరోలు మండలానికి చెందిన నలుగురికి పదవులు కల్పించిన గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కి సంజీవరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. గిద్దలూరు మార్కెట్ యార్డులో సోమవారం నిర్వహించనున్న ప్రమాణ స్వీకార మహోత్సవ వేడుకలకు కొమరోలు మండలంలోని కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు .పార్టీకి ,ప్రభుత్వానికి తాము అందిస్తున్న సేవలను గుర్తించి తమకు గిద్దలూరు మార్కెట్ యార్డులో పదవులు కల్పించిన శాసనసభ్యులు అశోక రెడ్డికి, గిద్దలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తముల కృష్ణ కిషోర్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి ,జిల్లా మార్కెట్ యార్డు చైర్మన్కు , తమకు పదవులు కల్పించుటకు సహకరించిన కొమరోలు సహకార సంఘం చైర్పర్సన్ ముత్తుముల సంజీవరెడ్డికి , కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోని అని వెంకటేశ్వర్లు యాదవ్ కు మండలంలోని కూటమి పార్టీల అగ్ర నేతలకు ,గోడి ఓబుల్ రెడ్డి, బిజ్జాల తిరుమలరెడ్డి, షేక్ హసీనా, గజ్జలకొండ నారాయణ ధన్యవాదాలు తెలిపారు. తమకు కల్పించిన పదవులకు న్యాయం చేస్తూ, నియోజకవర్గంలో రైతాంగ సమస్యల పరిష్కారానికి, వారి అభ్యున్నతికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

# చీకటి జీవోను వెంటనే రద్దు చేయాలి

## ఆమ్ ఆద్మీ నేత నేతి మహేశ్వర రావు




**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 3**

ప్రభుత్వ స్కూల్స్ పరిశీలన చేయండని ఆప్ ఇచ్చిన పిలుపుతో భయపడే ప్రభుత్వ స్కూల్స్ లోకి అనుమతి లేదంటూ వచ్చిన చీకటి జీవోను రద్దు చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ జోనల్ కన్వీనర్ నేతి మహేశ్వర రావు డిమాండ్ చేశారు. ఈ విషయమై ఆదివారం విజయవాడలో పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఆమ్ ఆద్మీ పార్టీ కేంద్ర నాయకత్వం పిలుపు మేరకు ఆగస్టు 1, 2025 న ఆంధ్రప్రదేశ్‌లో ఆప్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ పాఠశాలల పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం బయటి వ్యక్తులు ప్రభుత్వ పాఠశాలల్లోకి ప్రవేశించరాదు అని ఒక జీవో జారీ చేసిన విషయంపై ఆప్ జోనల్ కోఆర్డినేటర్ నేతి మహేశ్వరరావు విజయవాడ ప్రెస్ క్లబ్‌లో మాట్లాడారు.

రామవరప్పాడు ప్రాంతంలోని ఒక ప్రాథమిక పాఠశాలను తన సహచర్య నాయకుడు పర్వతనేని హరికృష్ణతో కలిసి పరిశీలించిన మహేశ్వరరావు , ఆ పాఠశాలలో కనీస సదుపాయాలేదని వెల్లడించారు. విద్యార్థులు తరగతులు లేక వరండాల్లో కూర్చుని చదవాల్సిన పరిస్థితి, తాగునీటి సౌకర్యం లేకపోవడం, బాలికలు, బాలురకు కలిపి ఒకే బాత్రూమ్ ఉండటం, చదువు పట్ల ఆసక్తి కోల్పోయే వాతావరణం ఉందని చెప్పారు.పిల్లలకు ఇచ్చే మిడ్‌డే మీల్‌లోనూ శుభ్రత లేదని పిల్లలు చెప్పగానే ఉపాధ్యాయులు కేసులు పెడతామని బెదిరిస్తున్నారని తెలిసింది. ఇదే ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థ స్థాయి అని విమర్శించారు.

**చీకటి జీవో వెనుక భయం...**

ఆప్ పార్టీ ప్రభుత్వ పాఠశాలల పరిశీలన చేపడుతుండగా ప్రభుత్వమే ఆగ్రహంతో జీవో జారీ చేయడం వెనుక స్కూళ్లలోని అసలు పరిస్థితులు బయటపడుతాయనే భయమే ఉందన్నారు.ఢిల్లీలో ఆప్ ప్రభుత్వం ఆధ్వర్యంలో రిక్షా కార్మికుని కుమారుడికి ఎమ్మెల్యే కుమారుడితో సమానంగా విద్య సౌకర్యాలు ఇచ్చారు. ఇక్కడ మాత్రం ఆ సౌకర్యాలేమీ లేవు. అలాంటి పరిస్థితుల్ని తల్లికి వందనం వంటి పథకాలతో మీసం మోపటం రాజకీయం మాత్రమే అని విమర్శించారు.

**లోకేష్ బాబుకు ప్రశ్న....**

మీ కుమారుడు చదివే ప్రైవేట్ పాఠశాలలో ఉన్న సదుపాయాల్లో కనీసం 1శాతం అయినా ప్రభుత్వ పాఠశాలల్లో ఉందా?" అనే ప్రశ్నను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను మహేశ్వరరావు సూటిగా ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు.

**విద్యను ప్రజల నుండి దూరం చేయాలని కుట్ర...**

ప్రైవేట్ స్కూళ్ల ఫీజులు రూ.40 వేలు కాగా ప్రభుత్వం ఇచ్చే సాయం రూ.15,000 మాత్రమే. అలా పేదవాడిని ప్రైవేట్ విద్య నుండి వేరుచేసి, ప్రభుత్వ స్కూళ్లు సర్వే స్థితిలో లేకుండా చేసి, దేశంలో అక్షరాస్యతను పడగొట్టే కుట్ర జరుగుతోందన్నారు. "పెద్దల కోసం మద్యం – పిల్లల కోసం విద్యలేని స్కూల్" అనే విధానంతో రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని ఆరోపించారు.

**ఆప్ సంకల్పం...**

ఆమ్ ఆద్మీ పార్టీగా పేదవాడికి నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో పనిచేస్తుందని, పేదల్లో చైతన్యం రేకెత్తించే మార్గమే ఇది అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆప్ నాయకుడు పర్వతనేని హరికృష్ణ పాల్గొన్నారు.

## పొదిలిలో రోడ్డు ప్రమాదం వ్యక్తి దుర్మరణం

**పొదిలి, పెన్ పవర్ , ఆగస్టు 3**

పొదిలిలో ఆదివారం నాడు జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి దుర్మరణం చెందారు పట్టణ శివారులోని బాప్టిస్ట్ పాలెం వద్ద ఈ సంఘటన జరిగింది ఒంగోలు నుండి పొదిలి వైపుగా వస్తున్న ఒక స్కార్పియో వాహనం బస్సును క్రాస్ చేసే క్రమంలో ఎదురుగా వస్తున్న ఒక ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు ఈ ప్రమాదంలో మరణించిన వ్యక్తి చీమకుర్తి మండలం రాజుపాలెం గ్రామానికి చెందిన సుబ్బారావు గా గుర్తించారు ఈ సంఘటనపై పొదిలి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.







## పుల్లల చెరువు నుండి హైదరాబాద్‌కి బస్సు ఏర్పాటు చేయండి

### పుల్లల చెరువు మండల ఉపాధ్యక్షులు రాములు

**పుల్లల చెరువు పెన్ పవర్ ఆగస్ట్ 3**

పుల్లల చెరువు మండల కేంద్రం నుండి హైదరాబాద్‌కు నేరుగా బస్సు సేవలు ప్రారంభించాలనీ పుల్లలచెరువు మండల ఉపాధ్యక్షుడు లింగంగుంట్ల రాములు అన్నారు.ప్రస్తుతం స్థానికులు హైదరాబాద్ వెళ్లేందుకు వినుకొండ,మార్కాపురం,యర్రగొండపాలెం లాంటి పట్టణాల వరకు ప్రయాణించి, అక్కడి నుండి బస్సులు ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనివల్ల ప్రయాణ సమయంలో ఎక్కువ ఖర్చు, సమయ నష్టం వాటిల్లుతోందనీ ఆయనఅన్నారు.విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు పెద్ద సంఖ్యలో హైదరాబాద్‌కి వెళ్లాల్సిన అవసరం ఉండడంతో నేరుగా బస్సు ఉంటే ప్రయోజనం కలుగుతుందని మండల ప్రజలు అభిప్రాయపడుతున్నారనీ ఆయన పేర్కొన్నారు. రోజువారీ ప్రయాణికుల సంఖ్యను పరిశీలించి, ఏపీ ఎస్ఆర్టీసీ అధికారులు త్వరలోనే బస్సు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.ఈ మేరకు సంబంధిత శాఖ అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు ప్రజాప్రతినిధులు అందజేశారు. అయిన ఫలితం లేదని ఆయన అన్నారు.